బహువచనం(-ము/-మి)

చేసెదము (1:2445)　　ఉండితిమి (1:3874)

పోవుదము(2:4888) (ఉభయసంప్రార్థనలో. కర్త: 'మనము')

మధ్యమ పురుష:

ఏకవచనం (-వు/-వి, -ము/-మ్ము)

చేసెదవు (3:4118)　　చేసితివి (4:2426)
చేయము (4:2516)　　రమ్ము (4:3332)

బహువచనం (-రు/-రి, - ఁడు/- ండు)

వచ్చినారు (6:2385)　　వచ్చితిరి (2:4385)
వినుఁడు (4:3900)　　పొండు (5:4064)

ప్రథమ పురుష:

ప్రథమ పురుషలో లింగవచనాలు కొన్ని విశిష్టతలను కలిగి ఉంటాయి.

మహత్:　　ఏకవచనంలో మహతీతరం
　　బహువచనంలో మహతీ సహితం

అమహత్:　　ఏకవచనంలో మహతీ సహితం
　　బహువచనంలో మహతీతరం

ఏకవచనం

మహద్వాచకం (- ఁడు, -ను)
　　వచ్చినాఁడు (6:948)　　వచ్చెను (6:9951)

అమహద్వాచకం (-దు/-ది, -ను)
మహతీ బోధకాలు:　　కలదు (6:1051)　　ఉన్నది (6:11432)

చెప్పెను (6:1137)

మహతీతరామహత్ బోధకాలు: కలదు (1:1264) ఉన్నది (1:2683)

బహువచనం

మహన్మతీ వాచకం (-రు/-రి)

మహత్బోధకాలు:

ఓడుదురు (1:240) పడిరి (1:371)

మహతీ బోధకాలు:

వెలయుదురు (47957) పాడిరి (6:824)

మహతీతరామహద్వాచకం: (-వు/-వి, -ను)

కలవు (2:6933) వినవచ్చుచున్నవి (3:1927)

చిక్కెను (3:3657)

## 4.3.1.1.2 భూతకాలం (past tense)

ధాతువుకు భూతకాల ప్రత్యయం, పురుష ప్రత్యయాలు చేరటంవల్ల భూతకాల రూపాలు ఏర్పడతాయి.

ధాతువు+భూతకాల ప్రత్యయం+పురుష ప్రత్యయం=భూతకాల క్రియారూపం

భూతకాల ప్రత్యయం మూడు రూపాల్లో ప్రవర్తిల్లుతుంది.

1) -ఆ/-అ
2) -ఇన/-ఇనా
3) -ఇతి/-తి/-ఇ/-ఎ

1) -ఆ/-అ:

నాల్గవ వర్గ ధాతువులమీద (చూ.4.2.4.4), ఐదవ వర్గ ధాతువులలోని ఉండు ధాతువు మీద (చూ. 4.2.4.5.3) వస్తుంది. '-అ' -ది (ప్రథమ పురుష ఏక వచన అమహద్వాచక ప్రత్యయం) ముందు, '-ఆ' - ఁడు (ప్రథమ పురుష ఏక వచన మహద్వాచక ప్రత్యయం) ముందు వస్తాయి.

ఉదా.

ఉండు-అ-ది=ఉన్న్*-అ-ది=ఉన్నది (1:3401)

ఉండు-ఆ- ఁడు=ఉన్న్*-ఆ- ఁడు=ఉన్నాడు (6:7438)

* భూతకాల ప్రత్యయమైన -అ/-ఆలు పరమైనపుడు 'ఉండు' -ఉన్న్-గా మారుతుంది (చూ.4.2.4.5.3)

2) -ఇన/-ఇనా

'-ఇనా' -ది, -విఅనే పురుష ప్రత్యయాల ముందు తప్ప తక్కిన అన్ని పురుష ప్రత్యయాలముందు వస్తుంది.

-ను (ఉత్తమ పురుష ఏకవచనం)
-ము (ఉత్తమ పురుష ఏకవచనం)
- ఁడు (ప్రథమ పురుష ఏకవచన మహద్వాచకం)
-రు (ప్రథమ పురుష బహువచన మహన్మహతీ వాచకం)

ఉదా.

తెచ్చు-ఇనా-ను=తెచ్చ్-ఇనా-ను=తెచ్చినాను (5:3288)
వచ్చు-ఇనా-ము=వచ్చ్-ఇనా-ము=వచ్చినాము (5:5022)
ఇచ్చు-ఇనా- ఁడు=ఇచ్చ్-ఇనా- ఁడు=ఇచ్చినాడు (1:3511)
వచ్చు-ఇనా-రు=వచ్చ్-ఇనా-రు-వచ్చినారు (6:2385)

3) -ఇతి/-తి/-ఇ/-ఎ

'-ఇతి' -ని (ఉత్తమ పురుష ఏకవచనం)

-మి ( ఉత్తమ పురుష బహువచనం)
-వి (మధ్యమ పురుష ఏకవచనం)
-రి (మధ్యమ పురుష బహువచనం) ప్రత్యయాల ముందు వస్తుంది.

'-తి' -ని (ఉత్తమ పురుష ఏకవచనం)
-వి (మధ్యమ పురుష ఏకవచనం) ప్రత్యయాలముందు వస్తుంది.

'-ఇ' -రి (ప్రథమ పురుష బహువచన మహన్మహతీ ప్రత్యయం) ముందు వస్తుంది.

'-ఎ' -ను (ప్రథమ పురుష ఏకవచన మహత్, అమహద్వాచకం, బహువచన మహతీత రామహద్వాచక ప్రత్యయం) ముందు వస్తుంది.

ఉదా.

ఆడు-ఇతి-ని=ఆడ్-ఇతి-ని=ఆడితిని (2:844)
ఇచ్చు-ఇతి-మి=ఇచ్చ్-ఇతి-మి=ఇచ్చితిమి (2:2946)
చిక్కు-ఇతి-వి=చిక్క్-ఇతి-వి=చిక్కితివి (2:955)
ఇచ్చు-ఇతి-రి=ఇచ్చ్-ఇతి-రి=ఇచ్చితిరి (2:2946)
ఎంచు-ఇతి-వి=ఎంచ్-ఇతి-వి=ఎంచితివి (3:1574)
ఉండు-ఇతి-ని=ఉండ్-ఇతి-ని=ఉండితిని (2:2317)
చూచు-ఇతి-వి=చూచ్-ఇతి-వి=చూచితివి (4:618)

4.3.1.1.3 తద్ధర్మార్థకం/భవిష్యత్కాలం

ధాతువుకు తద్ధర్మార్థక ప్రత్యయం, పురుష ప్రత్యయం చేరటంవల్ల తద్ధర్మార్థక రూపాలు ఏర్పడతాయి. ఇవి భవిష్యత్కాల రూపాలుగా కూడా పనిచేస్తాయి.

తద్ధర్మార్థక/భవిష్యత్కాల రూపం= ధాతువు+తద్ధర్మార్థక భవిష్యత్కాల ప్రత్యయం+పురుష ప్రత్యయం

తద్ధర్మార్థక/భవిష్యత్కాల ప్రత్యయం=/-∅, -ఎడి, -ఎద, -దు/

1) - :-ను (ప్రథమ పురుష ఏకవచన మహత్, అమహద్వాచకాలు, బహువచన మహతీత రామహద్వాచక ప్రత్యయం) ముందు

ఉదా.

తనరు -∅- న్=తనరున్ (6:1748)

ఉండు - ∅- న్=ఉండున్ (6:12244)

2) -ఎడి: -ని (ప్రథమ పురుష ఏకవచన మహద్వాచకం) ముందు వస్తుంది. ఈ ప్రత్యయం చేరిన రూపం శ్రీ రామాయణం కావ్యంలో లేదు.

3) -ఎద: -ను (ఉత్తమ పురుష ఏకవచనం)
-ము (ఉత్తమ పురుష బహువచనం)
-వు (మధ్యమ పురుష ఏకవచనం)
-రు (ప్రథమ పురుష బహువచన మహన్మహతీ వాచకం) ముందు వస్తుంది.

ఉదా.

చేయు-ఎద-ను=చేయ్-ఎద-ను=చేయుదును (1:4135)

చేయు-ఎద-ము=చేయ్-ఎద-ము=చేస్-ఎద-ము=చేసెదము (1:2445)

చూచు-ఎద-వు=చూచ్-ఎద-వు=చూచెదవు (6:2411)

వచ్చు-ఎద-రు=వచ్చ్-ఎద-రు=వచ్చెదరు (3:4057)

4) -దు: -ను (ఉత్తమ పురుష ఏకవచనం)
-ము (ఉత్తమ పురుష బహువచనం)
-వు (మధ్యమ పురుష ఏకవచనం)
-రు (ప్రథమ పురుష బహువచన మహన్మహతీ వాచకం) ముందు వస్తుంది.

ఉదా.

అను-దు-న్=అం*=దు-న్=అందున్ (5:85)

* తిదుటల పరమైనపుడు 'అను' ధాతువులోని 'దు' సున్నగా మారుతుంది. (చూ. 4.2.4.4.(~)(2))

చేయు-ద-ము=చేయుదము (4:5136)

ఉండు-దు-వు=ఉండు-దు-వు=ఉందువు (4:5739)

చూచు-దు-రు=చూచు-తు-రు=చూ-తు-రు=చూతురు (4:511)

## 4.3.1.1.4 విధ్యర్థకం

ధాతువుకు విధ్యర్థక ప్రత్యయం, పురుష ప్రత్యయం చేరితే విధ్యర్థక రూపాలు ఏర్పడతాయి. ఎక్కువగా ఈ రూపాలు మధ్యమ పురుషలోనే కనిపిస్తాయి.

విధ్యర్థక రూపం= ధాతువు+విధ్యర్థక ప్రత్యయం+పురుష ప్రత్యయం.

విధ్యర్థక ప్రత్యయం= /-ఉ/

ఇది -ము, -మ్ము (మధ్యమ పురుష ఏకవచనాలు), -డు, - ండు (మధ్యమ పురుష బహువచనాలు)ల ముందు వస్తుంది.

ఉదా.

ప్రోచు-ఉ-ము=ప్రోచ్-ఉ-ము=ప్రోవ్*-ఉ-ము=ప్రోవుము (2:5594)

విను-ఉ-ము=విన్-ఉ-ము=వినుము (2:10168)

చూచు-ఉ-ము=చూచ్-ఉ-ము=చూడ్#-ఉ-ము=చూడుము (4:113)

* ఉకారాద్య ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి చకారం వకారంగా మారుతుంది (చూ.4.2.4.2.)
# ఉకారాద్య ప్రత్యయం ముందు చూచు ధాతువులోని చివరి చకారం డకారంగా మారుతుంది (చూ.4.2.4.5.4)

## 4.3.1.1.5 విధ్యర్థక వ్యతిరేకం

ధాతువుకు విధ్యర్థక వ్యతిరేక ప్రత్యయం, పురుష ప్రత్యయం చేరి విధ్యర్థక వ్యతిరేక రూపం ఏర్పడుతుంది.

విధ్యర్థక వ్యతిరేక రూపం=ధాతువు+విధ్యర్థక వ్యతిరేక ప్రత్యయం.

విధ్యర్థక వ్యతిరేక ప్రత్యయం=/-అకు/

ఈ ప్రత్యయం మధ్యమ పురుష ప్రత్యయాలైన -ము (ఏకవచనం), - (డు (బహువచనం)ల ముందు వస్తుంది. '-అకు '-అకు' ప్రత్యయం తర్వాతి -ము వికల్పంగా లోపిస్తుంది.

-ము- ముందు:

వదలు-అకు-ము=వదల్-అకు-ము=వదలకుము (5:4948)

-ము లోపించిన రూపం:

వెఱచు-అకు-(ము)=వెఱచ్-అకు-(ము)=వెఱవ్*-అకు-(ము)=వెఱవకు(ము) (1:1517)

* ఉకారాద్య ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి చకారం వకారంగా మారుతుంది (చూ.4.2.4.2.)

సంశ్లిష్ట ధాతువులలో:

ఉంచు-అకు-(ము)=ఉంచ్*-అకు-(ము)=ఉంచకు(ము) (6:7070)

సంయుక్త ధాతువులలో:

వెఱచు-అకు- ఁడు=వెఱచ్-అకు- ఁడు=వెఱవ్#-అకు- ఁడు=వెఱవకుఁడు (3:2040)

పోనిచ్చు-అకు-(ము)=పోనిచ్చ్*-అకు-(ము)=పోనీ^-అకు-(ము)=

పోనీ-కు(ము)=పోనీకు(ము) (6:723)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాత్వంత అచ్చు లోపిస్తుంది. (చూ.4.2.2.1)
# ఉకారాద్య ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి చకారం వకారంగా మారుతుంది (చూ.4.2.4.2.)

^ అకారాద్య ప్రత్యయం ముందు ఇచ్చు>ఈ గా మారుతుంది (చూ.4.2.4.5.2)

## 4.3.1.1.6 ఆశీరర్థకం

ఆశీరర్థక రూపం=ధాతువు+ఆశీరర్థక ప్రత్యయం+పురుష ప్రత్యయం.

ఆశీరర్థక ప్రత్యయం=/-ఎడున్, -తన్/

ఉదా.

ఈ ప్రత్యయం చేరిన ప్రథమ పురుష రూపాలే కనిపిస్తున్నాయి.

## 4.3.1.2.1 క్రియా విశేషణాలుగా పనిచేసేవి

సాధారణంగా వీటిని అసమాపక క్రియలని వ్యవహరిస్తారు. శ్రీ రామాయణం కావ్య భాషలో క్త్వార్థక, వ్యతిరేక క్త్వార్థక, శత్రర్థక, అన్నంత, చేదర్థకాలలో ఈ రూపాలను గుర్తించవచ్చు.

1) క్త్వార్థకం (past participle)

భూతకాలిక అసమాపక క్రియలను క్త్వార్థకాలు అంటారు. ఇవి ప్రధాన క్రియా వ్యాపారానికి ముందు జరిగిన వ్యాపారాలను తెలుపుతాయి. ధాతువుకు క్త్వార్థక ప్రత్యయం (-ఇ) చేరటంవల్ల క్త్వార్థ క్రియా రూపాలు ఏర్పడతాయి.

క్త్వార్థ క్రియారూపం=ధాతువు+ఇ

దీనినే బాలవ్యాకర్త క్రియా పరిచ్ఛేదంలోని 38వ సూత్రంలోనూ, దాని వృత్తివచనంలోనూ వివరించారు. "సమానాశ్రయంబులం బూర్వకాలంబు నందివర్ణకంబగు" "*ఏకాశ్రయంబులగు క్రియల లోపల నెయ్యది పూర్వకాలికంబగుం దద్వాచియగు ధాతువున కివర్ణంబగు. ఇదియె క్త్వార్థంబు నాఁబడు." (చూ. బాలవ్యా. క్రియా.:38)
*వృత్తి వచనం

ఉదా.
సామాన్య ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

ఎత్తు-ఇ=ఎత్త్*-ఇ=ఎత్తి (1:1178)
వ్రాయు-ఇ=వ్రాయ్*-ఇ=వ్రాస్#-ఇ=వ్రాసి (2:3254)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాతువులోని చివరి అచ్చు లోపిస్తుంది. (చూ. 4.2.2.1)

# అగ్రాచ్చులు ఆదిగా గల (-ఇ/-ఎ) ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి యకారం సకారంగా మారుతుంది. (చూ. 4.2.2.3)

సంశ్లిష్ట ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:
ఒనరించు-ఇ=ఒనరించ్-ఇ=ఒనరించి (2:7482)

* వ్యతిరేకార్థంలో వలచు ధాతువుకు ఒల్ల ఆదేశంగా వస్తుంది. (చూ.4.2.4.5.11)

-ము ముందు:

కను-అ-ము=కన్*-అ-ము=కాన్-అ-ము=కానము (2:1061)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాత్వంత అచ్చు లోపిస్తుంది. (చూ.4.2.2.1)

-ఁడు ముందు:

తగు-అ-ఁడు=తగ్*-అ-ఁడు=తగఁడు (4:2332)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాత్వంత అచ్చు లోపిస్తుంది. (చూ.4.2.2.1)

## 4.3.1.1.8 ఉభయ సంప్రార్థన క్రియ

ధాతువుకు ఉభయ సంప్రార్థన ప్రత్యయం '-ద', పురుష ప్రత్యయం '-ము' పరం కావటంవల్ల ఉభయ సంప్రార్థన క్రియా రూపాలు ఏర్పడతాయి. దీనికి కర్తగా 'మనము' ఉంటుంది.

ఉభయ సంప్రార్థన రూపం=ధాతువు+ద+ము

ఉభయ సంప్రార్థన ప్రత్యయం=/-ద/

ఉదా.

చేయు-ద-ము=చేయుదము (4:5136)

## 4.3.1.2 అసమాపక క్రియలు (participles)

వాక్య సమాపనం చేయలేని క్రియా రూపాలను అసమాపక క్రియలు (participles) అంటారు. ఇవి రెండు రకాలు.

1. క్రియా విశేషణాలుగా పనిచేసేవి (అసమాపక క్రియలు)

2. విశేషణాలుగా పనిచేసేవి (ధాతుజ విశేషణాలు)

-ఎడు:

అగు-ఎడున్=అయ్య్*-ఎడు-న్=అయ్యెడున్ (2:2652)

* ఎకారాద్య ప్రత్యయం ముందు అగు - ధాతువు అయ్య్-గా మారుతుంది. (చూ. 4.2.4.5.1)

### 4.3.1.1.7 వ్యతిరేక క్రియ

సాధారణంగా ఇది తద్ధర్మార్థ/భవిష్యత్కాల బోధకంగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఇది భూతకాలాన్ని కూడా బోధిస్తుంది.

ఉదా.

లేవు (1:3646)
లేదు (2:831)
లేరు (2:1129)
లేఁడు (2:1144)

వ్యతిరేక క్రియా రూపం=ధాతువు+వ్యతిరేకార్థక ప్రత్యయం+పురుష ప్రత్యయం.

వ్యతిరేకార్థక ప్రత్యయం=/-అ/

-అ:

-ను (ఉత్తమ పురుష ఏకవచనం)
-ము (ఉత్తమ పురుష బహువచనం)
-వు (మధ్యమ పురుష ఏకవచనం)
-ఁడు (ప్రథమ పురుష ఏకవచన మహద్వాచకం)
-దు (ప్రథమ పురుష ఏకవచనమహద్వాచకం)
-రు (ప్రథమ పురుష బహువచన మహన్మహతీ వాచకం) ముందు వస్తుంది.

ఉదా.
-ను ముందు:

వలచు-అ-న్=ఒల్ల*-అ-న్=ఒల్ల్-అ-న్=ఒల్లన్(2:520)

సంయుక్త ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

కనుంగొను-ఇ=కనుంగొన్-ఇ=కనుంగొని (1:2973)

2) వ్యతిరేక క్త్వార్థకం (negetive past participle)

వ్యతిరేక క్త్వార్థక రూపం=ధాతువు+అక

ఉదా.
సామాన్య ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

చేయు-అక=చేయ్*-అక=చేయక (2:8264)

విను-అక=విన్*-అక=వినక (2:8780)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాత్వంత అచ్చు లోపిస్తుంది. (చూ.4.2.2.1)

సంశ్లిష్ట ధాతువుల నుంచి ఏర్పడ్డ రూపాలు:

ఉంచు-అక=ఉంచ్-అక=ఉంచక (6:7070)

సంయుక్త ధాతువుల నుంచి ఏర్పడ్డ రూపాలు:

అరికట్టు-అక=అరికట్ట్-అక=అరికట్టక (4:2389)

3) శత్రర్థకం (present participle)

ధాతువుకు '-చున్' అనే ప్రత్యయం చేరి శత్రర్థక రూపాలు ఏర్పడతాయి.

శత్రర్థకం=ధాతువు+చున్

ఉదా.
సామాన్య ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

నవ్వు-చున్=నవ్వుచున్ (2:6668)

అను-చు(న్)=అం*చు(న్) (6:1594)

* `-చున్' పరమైనపుడు అను ధాతువులోని '-ను' వికల్పంగా సున్నగా మారుతుంది. (చూ.4.2.4.4)

సంశ్లిష్ట ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

ఒనర్చు-చు(న్)=ఒనర్చుచు(న్) (5:3702)
చూపు-చు(న్)=చూపుచు(న్) (6:976)

సంయుక్త ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

వాపోవు-చు(న్)=వాపోవుచును (6:2954)

4) అన్నంతం (infinitive)

ధాతువుకు '-అన్' అనే ప్రత్యయం చేరటంవల్ల అన్నంత రూపాలు ఏర్పడతాయి.
అన్నంతరూపం=ధాతువు+అన్

ఉదా.
సామాన్య ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

దంచు-అన్=దంచ్*-అన్=దంచన్ (6:138)

సంశ్లిష్ట ధాతువుల నుంచి ఏర్పడ్డ రూపాలు:

చూపు-అఁ=చూప్*-అఁ=చూపఁ (2:3118)

సంయుక్త ధాతువుల నుంచి ఏర్పడ్డ రూపాలు:

కనబడు-అన్=కనంబడ్*-అన్=కనంబడన్ (4:1336)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి అచ్చు లోపిస్తుంది. (చూ. 4.2.2.1)

5) చేదర్థకం (conditional)/అప్యర్థకం (consessive)

ధాతువుకు చేదర్థక/అప్యర్థక ప్రత్యయం చేరి చేదర్థక/అప్యర్థక రూపాలు ఏర్పడతాయి.

చేదర్థక/అప్యర్థక రూపం=ధాతువు+చేదర్థక/అప్యర్థక ప్రత్యయం

చేదర్థక/అప్యర్థక ప్రత్యయం=/-అన్, -ఇనన్/

'-అన్': నాల్గవ వర్గంలోని ధాతువులమీద (చూ.4.2.4.4) ఐదవ వర్గంలోని 'ఉండు-' ధాతువు మీద (చూ. 4.2.4.5.3) వికల్పంగా చేరుతుంది. వికల్పం కనుక '-అన్' చేరకపోతే, '-ఇనన్' చేరుతుంది.

'-ఇనన్': తక్కిన అన్ని ధాతువులమీద చేరుతుంది.

ఉదా.
'-అన్':

అను-అన్=అన్న్*-అన్-అన్నన్ (2:679)

* అకారాద్య ప్రత్యయం ముందు నాల్గవ వర్గంలోని ధాతువుల చివరి నకారం, డకారం ద్విత్వం అవుతాయి. 'ఉండు-' ధాతువు 'ఉన్న్-' గా మారుతుంది. (చూ.4.2.4.4., 4.2.4.5.3)

కను-అన్=కన్న్-అన్=కన్నన్ (2:4934)

-ఇనన్:
సామాన్య ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

వేడు-ఇనన్-వేఁడ్*-ఇనన్=వేఁడినన్ (3:5446)

చేయు-ఇనఁ=చేయ్-ఇనఁ=చేస్#-ఇనఁ=చేసినఁ (6:1296)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి అచ్చు లోపిస్తుంది. (చూ.4.2.2.1)

#అగ్రాచ్చులు ఆదిగా గల ప్రత్యయాలు పరమైనపుడు ధాతువులోని యకారం సకారంగా